RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్   సంపుటి : 04   సంచిక : 188
సోమవారం, జూన్ 22, 2026 , పేజీలు - 4   వెల : 2/-

**మంచిమాట**
నీ తప్పును ఈరోజు కప్పిపుచ్చుకున్నంత మాత్రాన, రేపటి దాని పర్యవసానాన్ని తప్పించుకోలేవు.

### ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 45 నిమిషాలు ఆగిపోయిన ప్రధాని..
# నీట్ పరీక్షే కారణమా..?

**ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 45 నిమిషాలపాటు ఆగిపోయారు**

**ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 45 నిమిషాలపాటు ఆగిపోయారు. దీనికి కారణం నీట్ యూజీ పరీక్ష. ఆదివారం ఉదయం ప్రధాని మోదీ.. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జరిగిన యోగా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడినుంచి తిరిగి మధ్యాహ్నం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆయన ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునేసరికి మధ్యాహ్నం 1.15 గంటలైంది. ఆయన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవచ్చు. ప్రధాని కాబట్టి, ఎయిర్‌పోర్ట్ నుంచి త్వరగా బయటకు వచ్చి, తన అధికారిక నివాసానికి వెళ్లొచ్చు. ఇందుకోసం ట్రాఫిక్ కూడా క్లియర్ చేస్తారు. ఆయన ప్రయాణానికి ఎటువంటి ఆంక్షలు ఉండవు.అయినప్పటికీ మోదీ అక్కడే ఉండిపోయారు. అది కూడా 45 నిమిషాలు. 1.15 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మోదీ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉన్నారు. 2.00 గంటల తర్వాతే అక్కడి నుంచి బయల్దేరి తన అధికారిక



నివాసానికి వెళ్లారు. ప్రధాని అలా 45 నిమిషాలపాటు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోవడానికి కారణం నీట్ పరీక్ష. ఆదివారం మధ్యాహ్నం దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో కూడా చాలా సెంటర్లలో ఈ పరీక్ష జరుగుతోంది. అసలే ఇది చాలా ముఖ్యమైన పరీక్ష. పైగా ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించరు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాని మోదీ ఎయిర్‌పోర్ట్ నుంచి 1.15 గంటలకు బయటకు వస్తే.. తనకోసం ట్రాఫిక్ ఆపడం, సెక్యూరిటీ వంటి వాటి వల్ల ఇతరులకు ఇబ్బంది కలగవచ్చు.అందులో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కూడా ఉండొచ్చు. తను వెళ్లడం వల్ల నీట్ అభ్యర్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ప్రధాని ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయారు. పరీక్ష ప్రారంభమైన 2.00 గంటల తర్వాత మోదీ ఎయిర్‌పోర్ట్ నుంచి తన నివాసానికి వెళ్లిపోయారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని మోదీ ఆలోచించి నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామంగా పలువురు చెబుతున్నారు. ఇక, నీట్ పరీక్ష కొద్దిసేపటి క్రితమే ముగిసింది.



### రేపు ఢిల్లీకి వస్తున్నా, మీదే బాధ్యత
# రేవంత్ బిగ్ ట్విస్ట్..!!

**హైదరాబాద్, జూన్ 21 :**సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. మెట్రో ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ కొద్ది రోజులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు. కిషన్ రెడ్డి లక్ష్యంగా విమర్శలు చేస్తున్న సీఎం.. నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఢిల్లీకి వెళ్లాలని డిసైడ్ అయిన రేవంత్.. తాజాగా కిషన్ రెడ్డికి లేఖ రాసారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేయించాలని కోరారు. కిషన్ రెడ్డి స్పందన ఇప్పుడు కీలకంగా మారుతోంది.సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ సమయంలోనే కిషన్ రెడ్డి కి మరో లేఖ రాసారు.


### ఆరోగ్య తెలంగాణకు
# యోగానే మార్గం
: మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట జిల్లా, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు(ఆదివారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద యోగా దినోత్సవంలో పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మంత్రి పొన్నం, స్థానిక యువకులు, ఔత్సాహితులతో కలిసి యోగాసనాలు చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.యోగా అనేది సంప్రదాయంగా ప్రాచీన భారత వ్యవస్థలో, మన జీవన ప్రక్రియలో ఒక అంతర్భాగమని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ప్రజలందరికీ యోగాపై ప్రేరణ కలిగే విధంగా హుస్నాబాద్‌లో 12 సూర్య నమస్కారాలతో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# 70 ఏళ్లలోనూ యవ్వనంగా..
### యోగా డేలో సీక్రెట్ చెప్పిన ప్రధాని మోదీ!

**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోదీ పలు కీలక సూచనలు చేశారు. యోగా అనేది సంవత్సరంలో ఒక రోజులా మారకూడదని.. జీవితంలో ఒక భాగమవ్వాలని పిలుపునిచ్చారు. 70 ఏళ్ల వయస్సులోనూ రో గాల బారి నుంచి కాపాడుకోవాలంటే యోగాని ప్రాక్టీస్ చేయా లని సూచించారు. యోగా 365 కార్యక్రమాన్ని ప్రారం భిం చామని.. యువతతో పాటు అందరూ పాల్గొనాలని ప్రధాని నరేం ద్ర మోదీ పిలుపుని చ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సం దర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పశ్చిమ బెం గాల్ రాష్ట్రవ్యాప్తంగా




తొలిసారిగా పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ యోగా డేలో వేలాది మంది పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకే ఈ కార్యక్రమానికి చేరుకున్న మోదీ.. యోగా చేస్తే వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.యోగా కేవలం వ్యక్తిగత జీవితాన్ని మెరుగుపరచడానికే కాదని, ప్రపంచ భవిష్యత్ కోసం కూడా అవసరమంటూ ప్రధాని మోదీ ప్రసంగించారు. యోగా అనేది ప్రపంచాన్ని భారతదేశంతో అనుసంధా నించిం దని, ఇది మనుషులను ఒక్కటి చేస్తుందని ప్రధాని అన్నారు. జూన్ 21 ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా మారి ందని చెప్పారు. స్వామీ వివేకానంద, రవింద్రనాథ్ ఠాగూర్, శ్రీ అరబిందో వంటి మహనీయులు పుట్టిన గడ్డపై యోగా కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి ఇస్తోందని ప్రధాని అన్నారు.యోగా డేలో ప్రధాని మోదీ మాట్లాడిన ప్రసంగాల్లో ఇదే హైలెట్‌గా నిలిచింది. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందన్నారు.

### తెలంగాణ మట్టి గడ్డను తీర్చిదిద్దిన
# ముద్దుబిడ్డ జయశంకర్
: హరీశ్ రావు



**హైదరాబాద్, జూన్ 21:** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదినం నేడు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం స్పందించారు. ‘ తెలంగాణ మట్టి గడ్డను తీర్చిదిద్దిన ముద్దుబిడ్డ. తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక పునాదులు వేసిన మహోన్నత దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారు. చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకే అంకితమైన ఆయన జీవితం, పోరాటం, త్యాగం తరతరాలకు స్ఫూర్తి. వారి ఆశయాలకు అనుగుణంగా, ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులమై ఉంటామని పునరుద్ఘాటిస్తూ.. ఆచార్య జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు’ అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనే బీఆర్ఎస్ లక్ష్యం
: కేసీఆర్

**హైదరాబాద్, జూన్ 21 :** ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త, రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని ధారపోశారని, ఈ సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుందామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. బాల్యం నుంచే తెలంగాణ అస్తిత్వం కోసం, సామాజిక రాజకీయ చైతన్యంతో ఆలోచన చేస్తూ, అందుకు తగ్గ భావజాల వ్యాప్తిని కొనసాగించిన నిస్వార్థ మేధావి, తెలంగాణ స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం మలి దశ ఉద్యమాన్ని తాను ముందుకు తీసుకుపోయే క్రమంలో తన



ఆలోచనలకు జయశంకర్ దిక్సూచిగా నిలిచారని తెలిపారు .జయశంకర్ నాకు సైద్ధాంతిక మార్గదర్శిగా నిలిచా రు..రాష్ట్ర సాధన పోరాటంలో జయశంకర్ తనకు సైద్ధాంతిక మార్గదర్శిగా నిలిచారని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, రాజ్యాంగబద్ధంగా, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పంథా ద్వారా మాత్రమే సాధ్యమనే విశ్వాసంతో నిర్దిష్ట పరిస్థి తులకు అనుసరించి సాగిన తన కార్యాచరణకు ఆయన భేషంతుగా మద్దతునిచ్చారని చెప్పుకొచ్చారు. జయశంకర్ స్ఫూర్తి, ఎం తో ఉన్నతమైనదని.. క్రియాశీలమైనదని తెలిపారు. నాటి పదేళ్ల బీఆర్ఎస్ పాలన, సబ్బండ కులాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషిచేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపామని వెల్లడించారు. జయశంకర్ ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా తన పాలన కొనసాగిందని అన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తి త్వమే శ్రీరామరక్ష అని పదేపదే జయశంకర్ నినదించారని చెప్పుకొచ్చారు.జయశంకర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి..జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా, ఎంతటి త్యాగాలకైనా ఓర్చి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు బీఆర్ఎస్ కంకణబద్ధమై ఉందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. గడచిన రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో, ఆయన ఆశయాలు గాడి తప్పుతున్నాయని,సాగాలని పిలుపునిచ్చారు.


### అసేతు హిమాచలం యోగా చైతన్యం..
# ‘20 ఏళ్లనాటి ఫ్లెక్సిబిలిటీ నాది’

**అమరావతి:**హిమాలయాల ఉత్తర శిఖరాల నుంచి హిందూ మహాసముద్రపు దక్షిణ తీరాల వరకు ఆదివారం దేశమంతా యోగా చైతన్యంతో పులకించిపోయింది. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాల్లో కోట్లాది మంది యోగాసనాల్లో లీనమయ్యారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని, ఇది ప్రపంచం మొత్తాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ ఏడాది ‘ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా’ అనే ప్రత్యేక థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలు జరిగాయి. కేవలం జీవనకాలాన్ని పెంచడమే కాకుండా, శారీరక, మానసిక దృఢత్వంతో కూడిన నాణ్యమైన జీవనాన్ని అందించడమే ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం.వయసు



పెరిగినంత మాత్రాన మనిషిలోని సామర్థ్యం, శక్తి సామర్థ్యాలు తగ్గిపోకూడదని, నిరంతర ఎదుగుదలకు యోగా ఒక అద్భుతమైన మార్గమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేశప్రజలను, ప్రపంచ మానవాళిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ ఏడాది ఎంచుకున్న ‘ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా’అనే అంశం కేవలం వృద్ధులకు మాత్రమే పరిమితం కాదని, ఇది ప్రతి ఒక్కరిలో జీవితకాల ఆరోగ్య చైతన్యాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. వేలాది మంది ఉత్సాహవంతులతో కలిసి ఆయన యోగాసనాలు వేస్తూ దేశప్రజల్లో స్ఫూర్తిని నింపారు. 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోదీ తెచ్చిన ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతు తెలపడంతో ప్రారంభమైన ఈ గ్లోబల్ జర్నీ, నేడు ప్రపంచ సంక్షేమ ఉద్యమంగా మారింది.ప్రపంచాన్ని ఏకం చేస్తున్న యోగా శక్తిభౌగోళిక సరిహద్దులు, సంస్కృతీ సంప్రదాయాల విభేదాలను అధిగమించి మానవాళిని ఏకం చేసే గొప్ప శక్తి యోగాకు ఉందని ప్రధాని మోదీ కొనియాడారు. “భారతదేశంలో హిమాలయ శిఖరాల నుంచి నిండిపోయింది.

## హోర్ముజ్‌పై ట్రంప్ సంచలన ప్రకటన..
### చర్చలు విఫలమైతే ఇరాన్‌కు కొత్త అల్టిమేటం!



**అమెరికా:** అమెరికా ఇరాన్ మధ్య చర్చలు మళ్లీ బెడిసికొట్టేలా కనిపిస్తున్నాయి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ప్రకటించింది. అమెరికా కాల్పుల విరమణ ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించింది అంటూ ఇరాన్ చెబుతోంది. అమెరికా మాత్రం ఇరాన్ వ్యాఖ్య లను ఖండిస్తోంది. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధి నుంచి ప్రయాణించే నౌకలపై తాము ఎలాంటి టోల్ వసూలు చేయమని, చర్చలు విఫలమైతే వసూలు చేస్తామంటూ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.అమెరికా - ఇరాన్ మధ్య శాంతి ఒప్పంద చర్చలు మొదలవుతున్న సమయంలో ట్రంప్ ఓ అల్టిమేటం జారీ చేశారు. వంద రోజులకు పైగా సాగిన యుద్ధంలో ఇరు దేశాలు నష్టపోయాయి. మొత్తానికి ఎట్టకేలకు శాంతి ఒప్పందం కుదరడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. ఆదివారం నుంచి స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా - ఇరాన్ మధ్య శాంతి ఒప్పంద చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అమెరికా - ఇరాన్ మధ్య 60 రోజుల తాత్కాలిక కాల్పుల ఒప్పందం జరిగింది. ఈ గడువులోపు ఇరు దేశాల మధ్య శాశ్వత ఒప్పందం కుదరాలి. ముఖ్యంగా అణు చర్చలు సఫలమవ్వాలి. ఈ చర్చలు విఫలమైతే మళ్లీ కథ మొదటకే వస్తుంది. ఈ నేపథ్యంలో తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలోనూ, ఆ గడువు ముగిసిన తర్వాత కూడా హోర్ముజ్ జలసంధి నుంచి ప్రయాణించే నౌకలపై ఎలాంటి టోల్ వసూలు చేయబోమని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

మెదక్ టుడే


# గ్రీన్ మెడోస్ కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- ఘనంగా సత్కరించిన మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి**






**అమీన్‌పూర్, జూన్ 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మరియు బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.నూతన కమిటీ సభ్యుల వివరాలు:
కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులు వీరే:కాలనీ అధ్యక్షులు: రఘుపతి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్: శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ: మహేశ్వరరావు, ట్రెజరర్: శ్రీనివాసరాజు, జాయింట్ సెక్రెటరీ: మహేందర్ రెడ్డి.అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: నందారం నరసింహ గౌడ్ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధిలో కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై కమిటీ చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తా: రఘుపతి రెడ్డికాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో గ్రీన్ మెడోస్ కాలనీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీవాసులందరికీ ధన్యవాదాలు. నాకు అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తాను. కాలనీ అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అందరి సహకారంతో కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన క్రీడాకారులకు బహుమతుల బహుకరణ



**చేగుంట జూన్ 21 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలంలోని అనంతసాగర్ లో చౌడం మధు, నవీన్ సహకారంతో చేగుంట మండలంలోని అనంత సాగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విన్నర్ గా రాము టీం, రన్నర్ గా రాజు టీం గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింటూ భాను విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

# అమీన్‌పూర్: ఎన్.కె జంగం క్లినిక్‌ను ప్రారంభించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి





**అమీన్‌పూర్, జూన్ 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో పి.ఎన్.ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎన్.కె జంగం క్లినిక్'ను అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లినిక్‌ను ప్రారంభించిన అనంతరం తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ... "కె.సి.ఆర్ గారి మార్గదర్శకత్వంలో, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా బి.ఆర్.ఎస్ పార్టీ కృషి చేస్తోంది. అమీన్‌పూర్ అభివృద్ధిలో భాగంగా, స్థానిక ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసే ఏ సంస్థకైనా, వ్యక్తులకైనా మా సంపూర్ణ మద్దతు ఉంటుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరు గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, కొల్లూరి యాదగిరి, కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ క్లినిక్ ద్వారా స్థానిక పి.ఎన్.ఆర్ కాలనీ ప్రజలకు నిపుణులైన వైద్యుల సలహాలు, మెరుగైన చికిత్సలు తక్కువ ధరలకే లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ ప్రారంభోత్సవానికి స్థానికుల నుండి మంచి స్పందన లభించింది.

# నీట్ ( యూజీ)-2026 రీ-ఎగ్జామినేషన్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్**




**మెదక్,జూన్,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
జిల్లాలో నిర్వహిస్తున్న నీట్ ( యూజీ)-2026 రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, అభ్యర్థుల ప్రవేశ ప్రక్రియలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్--163 అమల్లో ఉన్నందున ఎవరూ గుంపులుగా నిలబడవద్దని, అనవసర రద్దీ సృష్టించకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు.పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, పరీక్షా పత్రాలు పరీక్షా కేంద్రాల నుంచి స్ట్రాంగ్‌రూమ్‌కు భద్రంగా చేరే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పరీక్షల పారదర్శకత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.జిల్లాలో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అభ్యర్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సాయి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ





**రామచంద్రాపురం, జూన్ 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం సాయంత్రం ఆయన కాలనీలో విస్తృతంగా పర్యటించి, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అమ్మవారి దేవాలయం మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు సంబంధించి నెలకొన్న భూ వివాదాల వల్ల పనులు నిలిచిపోయాయని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, దేవాలయ మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణాల విషయంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడటం తన బాధ్యతని స్పష్టం చేశారు. త్వరలోనే సంబంధిత వ్యక్తులు మరియు ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, చర్చల ద్వారా ఈ వివాదాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, కాలనీ అధ్యక్షులు వీర్ శెట్టి, మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సైబర్ బాధితులకు రూ.26.91 లక్షల రిఫండ్‌కు కోర్టు అనుమతి

**- జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 3,160 కేసుల పరిష్కారం**
**- రాష్ట్రంలో తొలి ఐదు స్థానాల్లో మెదక్ జిల్లా**
**- జిల్లా పోలీసుల పనితీరు అభినందనీయం : ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**




**మెదక్,జూన్,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మెదక్ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక కేసులను రాజీ ద్వారా పరిష్కరించి తొలి ఐదు స్థానాల్లో నిలిచిందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.
జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన రాజీకి అవకాశం ఉన్న 925 ఐపీసీ/బీఎన్ఎస్ఎస్/ఎస్ఎల్ఎల్ కేసుల్లో ఇరు వర్గాల మధ్య రాజీ కుదిరినట్లు తెలిపారు. అలాగే 343 ఈ-పెట్టి కేసులు, 1,892 డీడీ కేసుల్లో అడ్మిషన్, జరిమానా ప్రక్రియ పూర్తయిందన్నారు. మొత్తంగా 3,160 కేసులు జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైనట్లు వెల్లడించారు.సైబర్ నేరాల బాధితులకు కూడా త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. 41 సైబర్ క్రైమ్ కేసుల్లో రూ.23,52,838, అలాగే ఎఫ్ఐఆర్ నమోదు కాని 41 ఫిర్యాదుల్లో రూ.3,39,000 బాధితులకు తిరిగి అందించేందుకు కోర్టు అనుమతి లభించినట్లు చెప్పారు. మొత్తంగా రూ.26,91,838 బాధితులకు తిరిగి అందనున్నట్లు వెల్లడించారు.ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగే వివాదాలను శాశ్వత శత్రుత్వాలుగా మార్చుకోవద్దని సూచించారు. "రాజీ మార్గమే రాజమార్గం" అని పేర్కొంటూ, రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ఇరు వర్గాలు పరస్పర అవగాహనతో ముందుకు వచ్చి వివాదాలను పరిష్కరించుకోవాలని కోరారు. జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమన్వయంతో పనిచేసి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. జిల్లా పోలీసుల ఈ పనితీరు ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం






**చేగుంట జూన్ 21 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్వహించిన యోగ కార్యక్రమాలు జూన్ 12 నుండి వివిధ కార్యక్రమాలు ఇబ్రహీంపూర్ గ్రామంలో డాక్టర్ సంఘమిత్ర. మాట్లాడుతూ డోర్ టు డోర్ పర్యావరణ యోగ సెంటర్ వద్ద చెట్లు నాటడం ర్యాలీ తీయడం ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన శరీరంలో అవయవాలు బలం ఏర్పడతాయి మరియు మానసికంగా ఒత్తిడి ఉండదు మనసుకు మనశాంతి యోగ వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి కాబట్టి యోగకు క్రీడ ప్రాంగణం అవసరం లేదు కాబట్టి ప్రతి ఒక్కరూ చేయడం వల్ల ఆరోగ్యం తన ఉంటది కాబట్టి జూన్ 21 వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్. ప్రధానోపాధ్యాయులు లతంబ్రావు, హోమియోపతి,డాక్టర్ సంఘమిత్ర, గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి,ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,వార్డు సభ్యులు,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, యోగ టీచర్లు రాజ్యా నాయక్, నీరజ, ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు దుస్తుల పంపిణీ



**తుర్కపల్లి, జూన్ 21**
తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన 25 మంది ఆటో కార్మికులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొత్త రాములు, ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జింకల ఎల్లేష్ యాదవ్, చాప కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గజం వంశీ కుమార్, బర్ల అశోక్, ఆంజనేయులు ,సాగర్, ఎల్లేష్ పాల్గొన్నారు

## రామగుండం రైల్వే ఫ్లైఓవర్‌పై ఘోర ప్రమాదం

**:- మిషన్ భగీరథ ఆపరేటర్ రమేష్ మృతి**





**రామగుండం,జూన్ 21** :రామగుండం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రామగుండానికి చెందిన మాచినేని రమేష్ (32) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు.?స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామగుండం నివాసి అయిన మాచినేని రమేష్ అంతర్గాం మండలం ముర్మూర్ వద్ద గల మిషన్ భగీరథ పంప్ హౌస్‌లో ఆపరేటర్‌గా విధి నిర్వహణలో ఉన్నాడు. ఎప్పటిలాగే తన డ్యూటీ ముగించుకుని మోటార్ సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో రామగుండం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైకి రాగానే వెనుక నుండి అతివేగంగా వచ్చిన ఒక ట్రాన్స్‌పోర్ట్ బొలెరో వాహనం రమేష్ బైక్ ను బలంగా ఢీకొట్టింది.?ఈ ప్రమాదంలో రమేష్ తలకు,చేతికి,కాలుకు తీవ్ర గాయాలయ్యాయి.గమనించిన స్థానికులు వెంటనే 108 అత్యవసర వాహనంలో అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రమేష్ మృతి చెందాడు.?సమాచారం అందుకున్న రామగుండం సబ్ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి సంఘటనా స్థలాన్ని పరిశీలించి,కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనాన్ని,డ్రైవర్‌ను పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో డ్రైవర్ కు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత



**రామగుండం,జూన్ 21 :-**
రామగుండం ప్రాంతంలోని పొట్యాల గ్రామ ఆటో అడ్డాకు చెందిన ఆటో డ్రైవర్ జీడికంటి చిరంజీవి ఇటీవల జరిగిన ఘోర ఆటో ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రమాదం కారణంగా జీవనోపాధిని కోల్పోయిన ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని సంప్రదించారు.చిరంజీవి పరిస్థితిని తెలుసుకున్న వ్యాల్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించి, వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని,అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.హరీష్ రెడ్డి చూపిన మానవతా దృక్పథానికి స్థానిక ప్రజలు,ఆటో కార్మికులు మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఆదుకోవడం ద్వారా ఆయన మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారని వారు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**రాజాపేట జూన్ 21:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రాజాపేట లోని గురుకుల విద్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, రాజపేట సర్పంచ్ కోయ మధు, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు సాదబోయిన బోయిన శంకర్, చల్మలపల్లి లక్ష్మణ్, మెందు భగవాన్ రెడ్డి, బూర్గు శేఖర్ రెడ్డి, సంగెం వేణు తదితరులున్నారు.

## బీరంగూడలో అర్ధాంతరంగా ఆగిన బస్తీ దవాఖానా పనులు: ఆరోగ్య కేంద్రం కాస్తా 'మందుబాబుల అడ్డా'గా మార్పు!









**అమీన్‌పూర్, జూన్ 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బీరంగూడ మంజీరా కాలనీలో ప్రజల ఆరోగ్య అవసరాల కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బస్తీ దవాఖానా' నిర్మాణం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించినప్పటికీ, ప్రభుత్వం మారిన తర్వాత ఈ భవనం పనులు అటకెక్కాయి. ఫలితంగా లక్షల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనం నిరుపయోగంగా మారుతోంది.నిర్మాణంలో లోపాలా? లేక నిర్లక్ష్యమా?మంజీరా కాలనీలోని వినాయక బార్ పక్కన చేపట్టిన ఈ దవాఖానా నిర్మాణంలో భాగంగా, గోడలు కట్టి, స్లాబు వేసి, గదులు మరియు మరుగుదొడ్లను కూడా నిర్మించారు. అయితే, ఎంతో కీలకంగా సాగాల్సిన నిర్మాణం హఠాత్తుగా ఎందుకు ఆగిపోయిందన్నది స్థానికులకు అర్థం కావడం లేదు. దవాఖానా భవనం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని ఆశపడిన కాలనీవాసులకు ఇప్పుడు నిరాశే ఎదురవుతోంది.సామాజిక వ్యతిరేక శక్తులకు అడ్డాగా...దవాఖానా కావాల్సిన భవనం సకాలంలో పూర్తి కాకపోవడంతో, ఇప్పుడు ఆ ప్రాంతం 'మందుబాబులకు' అడ్డాగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ భవనం మందు తాగే స్థావరంగా మారిందని, దీనివల్ల స్థానిక కాలనీవాసులు, మహిళలు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారని వారు వాపోతున్నారు.ప్రభుత్వ అధికారుల స్పందన కరువుఈ భవనం నిర్మాణం ఎఫ్.టి.ఎల్ పరిధిలోకి వస్తుందని, అందుకే పనులు ఆగిపోయాయని కొందరు ఆరోపిస్తుండగా, మరికొందరు అధికారుల నిర్లక్ష్యమే కారణమని వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు పలు కీలక ప్రశ్నలను లేవనెత్తుతున్నారు:నిర్మాణం ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉంటే, శంకుస్థాపన చేసే సమయంలో అధికారులు ఎందుకు అనుమతి ఇచ్చారు?నిర్మాణం నిలిచిపోవడానికి అసలు కారణం ఏమిటి?ప్రభుత్వ సొమ్ముతో కట్టిన ఈ భవనాన్ని అసమాప్తంగా వదిలేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటి?అధికారుల వివరణ కోసం కాలనీవాసుల డిమాండ్ప్రస్తుత ప్రభుత్వం, సంబంధిత హెల్త్ డిపార్ట్‌మెంట్, స్థానిక ఎమ్మార్వో మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ఈ భవనం నిర్మాణ పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి లేదా ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉంటే, అక్కడ అసలు నిర్మాణం ఎందుకు చేపట్టారో వివరణ ఇవ్వాలని కోరుతున్నారు.అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, లేనిపక్షంలో ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ప్రజల ఆరోగ్యం కోసం ఉద్దేశించిన బస్తీ దవాఖానా, అధికారుల నిర్లక్ష్యం వల్ల నేడు శిథిలావస్థకు చేరడమే కాకుండా, అసాంఘిక శక్తులకు నిలయంగా మారడం పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## జాతీయ స్థాయిలో 'మానవ ధర్మ రక్షణ' (ఎం.డి.ఆర్) ఫౌండేషన్ సేవలకు గుర్తింపు.. 23వ జాతీయ పురస్కారం ప్రదానం





**పటాన్‌చెరు, జూన్ 21:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
నిస్వార్థ సేవే లక్ష్యంగా పటాన్‌చెరు కేంద్రంగా సమాజ సేవలో ముందుంటున్న 'మానవ ధర్మ రక్షణ' (ఎం.డి.ఆర్) ఫౌండేషన్‌కు మరో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన "పర్యావరణ మిత్ర జాతీయ పురస్కారాలు -- 2026" కార్యక్రమంలో భాగంగా, ఫౌండేషన్ చేసిన విశేష సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి హర్యానా మరియు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు ముఖ్య అతిథిగా హాజరై, ఫౌండేషన్ ప్రతినిధులకు ఈ అవార్డును అందజేశారు. ఈ వేడుకలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు, జాతీయ చైర్మన్ డాక్టర్ యామినేని ఉప్పలరావు, సినీ నటి పూజిత జొన్నలగడ్డ, అంతర్జాతీయ నమూనా (మోడల్) ఆశ్రిత రొయ్యూరు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.సేవా కార్యక్రమాలే ప్రాతిపదికగా...గత ఎన్నో ఏళ్లుగా ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం అందించడం, వైద్య సాయం, రేషన్ కిట్ల పంపిణీ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ నిరంతరాయంగా నిర్వహిస్తోంది. ఈ సేవలను గుర్తించిన నిర్వాహకులు ఫౌండేషన్‌ను ఈ జాతీయ పురస్కారంతో సత్కరించారు.సేవా బాధ్యత పెరిగింది: ఫౌండేషన్ ప్రతినిధులుఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "మా ఫౌండేషన్‌కు లభించిన ఈ 23వ జాతీయ పురస్కారాన్ని ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నాము. ఈ గుర్తింపు మాపై ఉన్న సేవా బాధ్యతను మరింత పెంచింది. ప్రజలందరి ఆశీస్సులు, సహకారంతో భవిష్యత్తులో మరిన్ని విస్తృతమైన సేవా కార్యక్రమాలను చేపట్టి, సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తాము" అని తెలిపారు.

## యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం: అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్






**మెదక్,జూన్,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసు సిబ్బందికి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పతంజలి మహిళ యోగ సమితికి చెందిన యోగా శిక్షకురాలు శ్రీమతి మనోరంజని హాజరై వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలను చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ హాజరై 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం. శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పే గొప్ప సాధన యోగ. ప్రతిరోజూ కొద్దిసేపు యోగా చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయి. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా ప్రతి ఒక్కరికీ అవసరం" అని అన్నారు.ముఖ్యంగా పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడి, అలసటను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని, అందరూ నిత్యజీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. యోగా శిక్షణ అందించిన పతంజలి మహిళ యోగ సమితి ప్రతినిధి శ్రీమతి మనోరంజనికి అదనపు ఎస్పీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సిఐ లు కృష్ణ మూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, రామ కృష్ణ, ఎసై లు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలెక్టర్ ప్రతిమా సింగ్

- ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్
- భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ
- వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన. చేయాలి
- యోగా గురువు రవి అధికారులతో ఆసనాలు చేయించారు.
- కలెక్టర్ ప్రతిమాసింగ్ యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు.





మెదక్,జూన్,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

ఆదివారం మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం ప్రాంగణంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -- 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భూక్య జ్ఞానేశ్వర్ , డిసిహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్ , ఆయుష్ విభాగం మోహన్ రెడ్డి , జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ,విశిష్ట యోగ గురువు ఆకుల రవి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ ప్రతిమాసింగ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.' ఆరోగ్యవ ంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్తో నిర్వహి ంచిన ఈ కార్యక్రమంలో,జిల్లా కలెక్టర్ , ప్రతి మాసింగ్ ఇన్చార్జి.అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ , మెదక్ ఆర్డీవో రమాదేవి లు స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవు తుందనిఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే థీమ్ తో ముందుకు సాగాలన్నారు మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసే ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం. అన్నారు. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ అని పిలుపునిచ్చారు. "యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ" అని పేర్కొన్నారు. అనంతరం యోగాలో పాల్గొన్న. ఆయుష్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు , క్రీడాకారులు క్రీడాభిమానులతో కలెక్టర్ ఫోటో సెషన్ లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, విశిష్ట యోగ ఇన్స్ట్రక్టర్ దేవేందర్ రెడ్డి , పిడి ఆనందం , నరసింహులు , కొండల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు , వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళాలు, స్వచ్ఛంద సంస్థలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఒలంపిక్ డే రన్ నిర్వహణ కమిటీ చైర్మన్ బి.గోపాలం ఆధ్వర్యంలో...

- మక్తల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



నారాయణపేట, జూన్ 21

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏపీ. జితేందర్ రెడ్డి ,పి. మల్లారెడ్డి ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ ఒలంపిక్ డే ను పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా ఒలంపిక్ డే రన్ నిర్వహణ కమిటీ చైర్మన్ బి.గోపాలం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయము 7 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా 250 మంది క్రీడాకారిణులు, క్రీడాకారులు అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం ప్రాముఖ్యతను ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఘనంగా ఒలంపిక్ డే పరుగును నిర్వహించారు. ఈ ఒలంపిక్ డే పరుగును డాక్టర్ మణికంఠ గౌడ్, బి.గోపాలం క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్లో జరిగిన సమావేశంలో బి.గోపాలం, డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఆధునిక ఒలంపిక్ క్రీడల వ్యవస్థాపకుడు డి కూ బర్టన్ ద్వారా 1948 జూన్ 23 నుండి ప్రపంచమంతట ప్రతి సంవత్సరం జూన్ 23న ఒలంపిక్ డే పరుగును నిర్వహించుకుంటున్నామని, క్రీడల ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తేవడం, శాంతిని పెంపొందించడం, చురుకైన జీవనశలిని ప్రోత్సహించడము, ఆత్మవిశ్వాసాన్ని నింపడం, ఒలంపిక్ విలువలైన శ్రేష్టత, గౌరవము, స్నేహము ,ఐక్యత, సంఘీభావము, పట్టుదల, క్రీడల పట్ల ఆసక్తిని పెంచడం, క్రీడలలో గెలవడం కాదు పాల్గొనడమే ముఖ్యం. జీవితములో జయించడం కాదు పోరాడటమే ముఖ్యం. ప్రయత్నించకపోతే గెలువ లేరని. క్రీడలలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని వారు తెలిపారు. ఒలంపిక్ డే పరుగును విజయవంతం చేసినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బి.గోపాలం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జాతీయస్థాయి 50 మంది క్రీడాకారిణులను, పీఈటీలను మెడల్స్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి.గోపాలం, తాన్ సింగ్, డాక్టర్ మణికంఠ గౌడ్, కోళ్ల వెంకటేష్ ,జి. శివకుమార్ ,వాకిటి హనుమంతు, రహీం పటేల్, హెచ్ఎం కురుమయ్య, తాయప్ప, అంబదాస్, రవూఫ్, మూర్తి, పిడి, పీఈటీలు అమ్రేష్, దామోదర్, స్వప్న, రమ్య, చంద్రకళ, అవంతి, రేణుక, శ్రీనివాస్, 250 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జిల్లాలో నీట్ పరీక్షలు నిర్వహణ

- జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్
- పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్
- 481 అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 423 పరీక్షలకు హాజరు
- 58 అభ్యర్థులు వివిధ కారణాలతో గైర్హాజరు
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్







మెదక్,జూన్,21,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)

మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిం చిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడించారు. జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ ఆదివారం మెదక్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించగా పరీక్షా కేంద్రాన్ని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డీఎస్పీ ప్రసన్నకుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ , సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పటిష్ట ప్రణాళిక ద్వారా సమావేశాలు నిర్వహించుకుని వివిధ శాఖల అధికారులకు సూచనలు సలహాలు అందించడం జరిగిందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా వసతులు కల్పించినట్లు వెల్లడించారు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు అభ్యర్థులను ప్రవేశ ద్వారం వద్ద తనిఖీలు నిర్వహించి లోపలికి అనుమతించడం జరిగిందన్నారు పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ యంత్రాంగం 163 బి.ఎన్.ఎస్ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి పటిష్ట భద్రత నడుమ పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 481 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా కేవలం 421 మంది మాత్రమే పరీక్షకు హాజరైనట్లు వివరించారు వివిధ కారణాల వల్ల 58 మంది గైర్హాజర్ కావడం జరిగిందని అన్నారు. నీట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినట్లు చెప్పారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి, సతీమణి వాకిటి లలిత



నారాయణపేట, జూన్ 21

మక్తల్ నియోజకవర్గంలో ఆదివారం జరిగినవివిధ శుభకార్యాలలో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి, సతీమణి వాకిటి లలితలు పాల్గొని ఆశీర్వదించారు. మక్తల్ మున్సిపాలిటీ 5 వ వార్డ్ కౌన్సిలర్ పెయింటర్ వేంకటేష్ కూతురి శారి ఫంక్షన్ కు మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత హాజరై చిన్నారి ని ఆశీర్వదించారు. అలాగే మక్తల్, మాగనూరు మండలాల్లోని పలు వివాహ శుభకార్యాలలో మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నారాయణపేట జిల్లాలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



నారాయణపేట, జూన్ 21

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా ా= గార్డెన్స్ లో ఆదివారం ఆయుష్ శాఖ, నారాయణపేట జిల్లా, పతంజలి యోగ సమితి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, యోగా సాధకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా ఆసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించి వాటి వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి వివరించారు. ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, జీవనశైలి వ్యాధులను నివారించడంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పతంజలి యోగ సమితి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పాల్గొన్న అధికారులు, సిబ్బంది మరియు ప్రజలకు ఆయుష్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లతో కొంగొత్త వెలుగులు

- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



పాపన్నపేట,జూన్,21,మెదక్ టుడే న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో సరికొత్త వెలుగులు సంతరించుకున్నాయని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం అబ్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి లబ్ధిదారులు రాణెమ్మ వెంకయ్య,సులోచన అశోక్ ల నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామం లోని ప్రాథమికొన్న త పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కై కొబ్బరికాయ కొట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,పార్టీ నాయకులు. ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్ అప్ప,గౌస్,ఖలీమ్, సుంకరి శివయ్య,ముసేట్టి కిష్టయ్య, శ్రీనివాస్, ప్రవీణ్,ప్రసాద్, సాయి,భరత్, అంజి,శ్రీశైలం,చోటు,వినేష్ తదితరులు పాల్గొన్నారు.

# 28వ, సారి చైర్మన్ గా గాల్ రెడ్డి ఏకగ్రీవశీ



రాజాపేట, జూన్ 21

రాజాపేట మండలం చల్లూరు అన్నదాత పాల సొసైటీ మదర్ డైరీ చైర్మన్ గా 28వసారి ఆర్కాల గాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో గాల్ రెడ్డిని మరోసారి చైర్మన్ గా ఎన్నుకొనగా ధ్రువీకరణ పత్రం అందజేశారు. డైరెక్టర్లు ఆడి రైతులు నాయకులు గాల్ రెడ్డిని అభినందించి సత్కరించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..